# ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిసిలకు అవకాశం ఇవ్వండి

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- ఓబీసి నాయకులతో కలసి పలు సీనియర్ నాయకులకు వినతిపత్రం అందచేత



4

keratam.in

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

గురువారం, 06 జూలై 2023

08



2

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు

## పేదలకు వరం

- అభివృద్ధి.. సంక్షేమంలో సీఎం కేసీఆర్‌ది పెద్ద మనసు
- అనేక పథకాలు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ
- 26 చెక్కులకు గాను రూ.26 లక్షల పంపిణీ అందజేసిన రేగా

## గిరిజనులకు స్వర్ణ యుగం

- అడవి బిడ్డల కల నెరవేర్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పోడు రైతులకు రైతుబంధు, రైతు బీమా
- పోడు భూములపై గిరిజనులకే యాజమాన్య హక్కు
- భావితరాల జీవనోపాధికి భద్రత కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అశ్వాపురం మండలానికి చెందిన 2454 రైతులకు పోడు పట్టాలు పంపిణీ

3

# ప్రజల చెంతకే ... ఆరోగ్య సేవలు..

## మీ ఆరోగ్యం.. మా బాధ్యత

- గడపగడపకు వైద్యం అందాలన్నదే లక్ష్యంగా డా.గడల వినూత్న ఆలోచన
- డా.జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్లినిక్
- గత నెల రోజులుగా పాల్వంచ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు
- అనేక మంది నిరుపేదలకు, పల్లె వాసులకు వివిధ రకాల వైద్య సేవలు
- ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు
- డా.గడల ఔదార్యానికి వెల్లువెత్తుతున్న సర్వత్రా హర్షాతిరేఖాలు




శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విద్య, వైద్యం, ఉపాధి ఈ మూడు రంగాలు సంవృద్దిగా ప్రజలకు అందుబాటులో ఉంటే ప్రజల జీవన విధానం ఎంతో మెరుగుగా ఉంటుంది. తద్వారా ఆ ప్రాంతం ఎంతో బాగుంటుంది అనే ఉద్దేశంతో గత సంవత్సరంన్నర కాలం క్రితం కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతంలో డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఈ మూడు రంగాల్లో చేయూతనందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పాల్వంచ పట్టణంలో గత సంవత్సరం రెజీనా కార్మెలి కాన్వెంట్ స్కూల్ నందు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పాల్వంచ పట్టణ మండల ప్రజలకు 4000 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. ఈ సంవత్సరం కేటీపీఎస్ కాలనీ నందు కేటీపీఎస్ ఉద్యోగులకు, ఆర్టీషన్స్‌కు, ఇంజనీర్స్‌కు, మీడియా వారికి మరొక మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి 3500 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. ఈ రెండు హెల్త్ క్యాంపుల నందు పాల్వంచ పట్టణంలో, మండలంలో ఉన్నటువంటి అందరికీ వైద్య పరీక్షలు అందలేదనే ఉద్దేశంతో పాల్వంచ పట్టణ, మండలాలలో గడపగడపకు వైద్యం అందాలనే ఉద్దేశంతో జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా పాల్వంచ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్,



ఎక్రే టెక్నీషియన్స్, ఫార్మసిస్టులతో వారి గ్రామంలో వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి కావలసినటువంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈరోజు పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నెహ్రూ నగర్ లోని రాతి చెరువు కట్ట ప్రక్కన హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపునకు సుమారు 300 మంది వరకు వచ్చి వివిధ రకాల వైద్య సేవలు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పిట్టల సంపత్ కుమార్, సంగ్లోత్ రంజిత్, జూపల్లి దుర్గాప్రసాద్,కాల్వ ప్రసాద్, జంగం వినోద్, యాదాల ఆనందరావు, గద్దం విజయ్, కొట్టే రవి,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు

# పేదలకు వరం



- అభివృద్ధి.. సంక్షేమంలో సీఎం కేసీఆర్‌ది పెద్ద మనసు
- అనేక పథకాలు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ
- 26 చెక్కులకు గాను రూ.26 లక్షల పంపిణీ అందజేసిన రేగా



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

పేదలకు వరంలా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిలిచాయని, అభివృద్ధి.. సంక్షేమంలో సీఎం కేసీఆర్‌ది పెద్ద మనసని, అనేక పథకాలు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పుతో పాటు అనంతరం కెసిఆర్ కిట్టు ఆడబిడ్డ పుడితే రూ.13వేలు మగ బిడ్డ పుడితే రూ.12 వేలు అందిస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట కె.వి.ఆర్ ఫంక్షన్ నందు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను 26 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 26 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,పథకం నేటి వరకు 13 లక్షల మందికి కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ది పెద్ద మనసు అని అనేక పథకాలు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతివైపు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఆడపిల్ల పెండ్లి అనంతరం కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష 116 రూపాయలు, గర్భం దాల్చితే అంగన్వాడి ద్వారా పోషకాహారం ప్రభుత్వం ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత కాన్పు అనంతరం కెసిఆర్ కిట్టు ఆడబిడ్డ పుడితే రూ.13వేలు మగ బిడ్డ పుడితే రూ.12 వేలు ఆయా బిడ్డలు చదువుకోడానికి ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడే వరకు ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుతూ వారికి అన్ని తానే నిలిచింది ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో ఎంతోమంది పేద కుటుంబాలు పెండ్లిల్లు భారం తగ్గిందని తెలిపారు ఆడబిడ్డలు తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.



# బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయం
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే విపక్షాల ఆరోపణలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- రూ.కోటి 20 లక్షల అంచనా వ్యయంతో బిటి రోడ్డు
- రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని, అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయమని, అభివృద్ధిని చూసి ఓర్వలేకే విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి మణికంఠ నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎస్‌డిఎఫ్ నిధులతో సుమారు కోటి 20 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేయడం జరిగింది. తొలిత కార్యక్రమానికి విచ్చేసిన వారికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో అనతి కాలంలోనే మన సమగ్ర అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన సీఎం కేసీఆర్ సారాధ్యంలో విద్యా, వైద్యం వ్యవసాయం మౌలిక వసతుల సంక్షేమ రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. గ్రామాలలో ఒకప్పుడు మట్టి రోడ్లు ఉండేవి ఇప్పుడు ప్రతి గల్లీకి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పల్లెల స్వరూపాన్ని పూర్తిగా మార్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పల్లెలలో ప్రగతికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలనే దే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.





# గిరిజనులకు స్వర్ణ యుగం

- అడవి బిడ్డల కల నెరవేర్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పోడు రైతులకు రైతుబంధు, రైతు బీమా
- పోడు భూములపై గిరిజనులకే యాజమాన్య హక్కు
- భావితరాల జీవనోపాధికి భద్రత కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అశ్వాపురం మండలానికి చెందిన 2454 రైతులకు పోడు పట్టాలు పంపిణీ
- రేగాకు డప్పుచప్పళ్లు.. మంగళహారతులు.. పూల వర్షంతో ఘన స్వాగతం





**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

అడవి బిడ్డల కల నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, రాష్ట్రంలోని గిరిజనులకు ఇక స్వర్ణ యుగమేనని, పోడు రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తిస్తుందని, పోడు భూములపై గిరిజనులకే యాజమాన్య హక్కు కల్పించిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని, భావితరాల జీవనోపాధికి భద్రత కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట కె.వి.ఆర్ ఫంక్షన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని 17 గ్రామపంచాయతీ చెందిన 2454 రైతులకు గాను 5221 ఎకరాలకు సంబంధించిన పోడు హక్కు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి, వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది, తొలిత అన్ని గ్రామాలకు చెందిన స్థానిక ప్రజలు పార్టీ ముఖ్య నాయకులు డప్పు చప్పులతో మంగళ హారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రైతులకు భరోసా ఉంటుందని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీతో గిరిజన జీవితాలలో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. అడవి బిడ్డల బతుకులకు బిఆర్ఎస్ సర్కార్ పాలనలో భరోసా వచ్చింది అన్నారు, పోడు భూముల పట్టాలతో రాష్ట్రంలో గిరిజనులకు స్వర్ణ యుగం మొదలైందని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల చిరకాల కోరికను బిఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిందఅన్నారు. ఆనాడు జల్ జంగిల్ , జమీన్ కోసం పోరాడిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ సేవాలాల్ ల ఆదర్శాన్ని పునికి పుచ్చుకొని నేడు గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి వారి సరసన చేరిన మహానీయుడు సీఎం కేసీఆర్ గారిని కొనియాడారు. కాంగ్రెస్ బిజెపి మోసపూరితత మాటలను నమ్మకుండా ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేసి బిఆర్ఎస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో మూడోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ గారు ఇచ్చిన మాట ప్రకారం పోడు రైతులకు కొట్టాలి ఇవ్వడంతో పాటు రైతు బంధు పథకం ద్వారా ఎకరానికి 10 వేలు అందిస్తున్నాడని తెలిపారు,ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజనులకు ఎన్నో ఇబ్బందులు తప్పయి అన్నారు సీఎం కేసీఆర్ గారు చిత్తశుద్ధితో తీసుకున్న నిర్ణయాల కారణంగానే పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అన్నారు.










## సంక్షేమ అధికారులను అభినందించిన జీఎం పర్సనల్

**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్పొరేట్ జిఎం, పర్సనల్(వెల్ఫేర్ అండ్ ఆర్‌సి) ఛాంబర్ నందు బుధవారం కార్పొరేట్ కమ్యూనికేషన్ సెల్ కొ-ఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన సంక్షేమ అధికారుల నియామకాల కోసం నిర్వహించిన పరీక్షలో సంక్షేమ అధికారిగా అర్హత సాధించి ఆర్‌జి-3 ఏరియాకి నియమితులై వెళ్తున్న పి.సాయికృష్ణతో పాటు ఇతర ఏరియాలకు నియమితులై వెళ్తున్న నూతన సంక్షేమ అధికారులను జనరల్ మేనేజర్(పర్సనల్) కే.బసవయ్య అభినంధించి, అంకిత భావముతో పని చేస్తూ వృత్తి పరముగా ఉన్నత స్థానానికి ఎదగాలని అభినంధించారు. అదే విధముగా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు పని సీనియర్ ఆసిస్టెంట్‌గా పని చేస్తూ భూపాలపల్లి ఏరియాకి బదిలీపై వెళ్తున్న నవతని కూడా అభినంధించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పర్సనల్ కే.బసవయ్యతో పాటు ఏజిఎం పర్సనల్ శ్రీనివాస్, డివై.పిఎం గట్టు స్వామి, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, పర్సనల్(వెల్ఫేర్) డిపార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిసిలకు
# అవకాశం ఇవ్వండి

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- ఓబీసి నాయకులతో కలసి పలు సీనియర్ నాయకులకు వినతిపత్రం అందచేత



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

మన రాష్ట్రంలో ఓబీసీ (బీసీ)ల జనాభా శాతం సగటు 50శాతానికి పైమాటే. కొన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో అయితే 60శాతం నుంచి 75 శాతం వరకు బీసీ ఓటర్లు ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్య విషయానికి వచ్చినపుడు బిసిల వాటా 15శాతం మించడంలేదు. రాష్ట్రంలో మొత్తం 88 జనరల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం 7–8 నియోజకవర్గాల్లో అధిక శాతం ముస్లిం ఓటర్లు ఉంటారు. మిగతా 80 నియోజకవర్గాల్లో 55శాతం నుంచి 75 శాతం వరకు ఓబీసీ ఓటర్లే. మన జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే సీట్ల కేటాయింపు జరగాలని మన కాంగ్రెస్ పార్టీ బీసీ సీనియర్ నేతలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో మన వర్గాలకు న్యాయం జరగలేదు. మళ్లీ 2023 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మన ప్రాతినిధ్యం గూర్చి మన అధిష్టానికి ముందస్తుగా విన్నవించి సమన్యాయం కోసం అర్థించాల్సిన అవసరం ఉంది. ఓబీసీలు మొదటి నుంచి కాంగ్రెస్ పక్షాన ఉన్నారు. 1978లో దేశమంతా కాంగ్రెస్ ఓడినప్పటికీ రెడ్డి కాంగ్రెస్ పేరుతో 90శాతం రెడ్లు ఇందిరమ్మ నాయకత్వాన్ని వ్యతిరేకించినా ఆంధ్రప్రదేశ్) తెలంగాణ ఓబీసీలు ఇందిరమ్మకు అండగా నిలిచి కాంగ్రెసు అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించారు. ఇలాంటి ఎన్నో ఉదాహరణల్లో బీసీ (ఓబీసీ)లు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారు. బీసీల ప్రాతినిధ్యం మాత్రమే ఏ ఎన్నికల్లోనైనా గెలుపుని స్తుందని కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలియ జేస్తున్నాయి. ఆ విధమైన ఫలితాలను తెలంగాణలో ఉండాలంటే బీసీలకు పెద్దపీట వేయాల్సిందే. నేడు కాంగ్రెస్ అధిష్టానం, రాహూ ల్గాంధీ పార్టీలో ఓబీసీ (బీసీ)ల వాటాకు సంపూర్ణమద్దతును తెలియజేస్తున్నారు. ఓబీసీల జనగణనకు హామీ ఇచ్చి మనలో మనోధైర్యాన్ని నింపారు. ఈ సానుకూల పరిస్థితుల్లో మన రాష్ట్రంలో బీసీల శాతం మేరకు ఓబీసీల గెలుపు అనుకూలంగా ఉన్న అత్యధిక నియోజవర్గాల్లో మన వారికి పోటీకి అవకాశం కల్పించాలని అన్ని స్థాయిల కాంగ్రెస్ సభ్యులు కోరుకుంటున్నారు. కాగా సీనియర్ లీడర్లు అధిష్టానాన్ని ఒప్పించి తమ తరపున ప్రాతినిధ్యం వహించి బిసి అభ్యర్థులకు టికెట్ లు కేటాయించి వర్గాలకు న్యాయం చేకూర్చాలని బీసీ వర్గానికి చెందిన కాంగ్రెస్ టికెట్ ఆశావాహులు సీనియర్ కాంగ్రెస్ నాయకులైన ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, రించి మీరు మాకు నాయకత్వం వహించి ముందుకు నడిపించాలని సవినయంగా అరిస్తున్నామని బిసి నాయకులు ప్రచార కమిటీ చైర్మన్ మధుయష్కీ గౌడ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ లను కలిశారు. ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు బీర్ల ఐలయ్య, ప్రదీప్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, వై కృష్ణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, యాదగిరి, శ్రీనివాస్, తిరుపతి, కృష్ణయ్య గౌడ్, రేణుకా నారాయణ, బంగారు రాజు తదితరులు కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిసిన వారిలో ఉన్నారు.



# నూతన విద్యార్థులకు
# పాత సమస్యలే స్వాగతం

**పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ**



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

నూతన విద్యా సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో పాత సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని పిడియస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. మణుగూరు పట్టణంలో బుధవారం పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ముద్రించిన నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం తెలుపుతూ గోడపత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం గాలికి వదిలేసిందని తెలిపారు. ఉన్న విద్యా సంస్థలలో మౌలిక సౌకర్యాలు కల్పించకుండా అధ్యాప కులను నియమించకుండా నూతన గురుకు లాలను ఏర్పాటు చేసి విద్యార్థులను గురుకులాలకు తరలించినప్పటికీ అక్కడ కూడా ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని దీనితో ప్రాథమిక విద్యా సంస్థలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేక వెలవెలలాడుతున్నాయని తెలిపారు. దీని వెనక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని కులాల పేరుతో మతాల పేరుతో గురుకులాలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను గందరగోళం చేస్తూ ఉన్న విద్యా సంస్థలను అభివృద్ధి చేయకుండా కొత్త గురుకు లాలను ఏర్పాటు చేసి లక్షల్లో బిల్డింగ్ రెంటు కొడుతున్నారు కానీ శాశ్వత స్థలాల కేటాయింపు భవన నిర్మాణాలు చేపట్టలేదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు అంజి, చందు, దివేందర్, సాయినాథ్, దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులలో
## నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్

**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కోర్టు జూన్ రెండో తేదీ 2022న ఏర్పాటు చేయబడింది. అంతకుముందు ఐదవవ అదనపు జిల్లా జడ్జి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడిన పోసాని రాధాకృష్ణమూర్తి నూతనంగా ఏర్పడిన ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టుకు ఇన్చార్జిగా ఇప్పటివరకు పని చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముగ్గురు సీనియర్ న్యాయవాదులను నియమించారు. రాష్ట్ర ప్రభుత్వము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పోసాని రాధాకృష్ణమూర్తిని నియమించారు. రాధాకృష్ణమూర్తి గురించి పాఠకులకు విదితమే.ఫోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీని యర్ న్యాయవాది వెలగల నాగిరెడ్డిని నియమించారు. వెలగల నాగిరెడ్డి 1983లో ప్రముఖ సీనియర్ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీ నారాయణ వద్ద జూనియర్‌గా పనిచే శారు. మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయ వాది రావి విజయకుమార్‌ను నియమించారు. రావి విజయ్ కుమార్ ప్రముఖ సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు వద్ద జూనియర్‌గా పనిచేశారు.



## లారీలను పాత పద్దతిన బయటికి పంపించాలి
### జీఎంకు విన్నవించిన టీబీజీకేఎస్ యూనియన్

**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

పీవీకే 5 బంకర్‌ల వద్ద ప్రైవేట్ లారీలు బొగ్గును నింపుకొని వెబ్రిడ్జి వద్ద వెయింగ్ చేసుకొని ఆర్‌సి హెచ్‌పి రోడ్ నుండి బయటకు వెళ్ళేవి. కానీ ప్రస్తుతం పీవీకే 5 షాఫ్ట్‌కు కార్మికులు డ్యూటీకి వెళ్లే మార్గం నుండి బొగ్గు లోడ్ లారీలను డైవర్ట్ చేయడం జరుగుచున్నది. దీనివలన రోడ్ ఆక్సిడెంట్స్‌కు అవకాశం వుంది. కావున పాతది పద్ధతి ప్రకారమే బొగ్గు లోడ్ లారీలను ఆర్‌సి ఎస్ పి రోడ్ వెంబడి బయటకు పంపించుటకు అనుమతించాలని కేజియం ఏరియా జనరల్ మేనేజర్‌ని కలసి టీబీజీకేఎస్ యూనియన్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. అదేవిధంగా కొత్తగూడెం ఏరియా సమస్యలను కూడా జిఎంతో చర్చించడం జరిగినది. టీబీజీకేస్ కేజిఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ జిఎం కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజుతో చర్చించడం జరి గింది. వారితో పాటు పివికే 5 పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, తదితరులు ఉన్నారు.



## పోడు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా

**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

సుజాతనగర్ మండల కేంద్రంలో పోడు పట్టాల పంపిణీ సందర్భంగా సుజాతనగర్ సెంటర్ నుండి భారీ ర్యాలీతో ఎమ్మెల్యే వనమాకి పోడు భూముల లబ్ధిదారులు భారీ ఘన స్వాగతం పలికారు. సుమారు 1000 మంది పోడు లబ్ధిదారులకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన చేతుల మీదుగా స్వయంగా పోడు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘ వేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ శ్రీమతి భూక్యా విజయలక్ష్మి, తహసీల్దార్ సునీల్ రెడ్డి, ఎంపిడీవో వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూఖ్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం తులసి రెడ్డి, ఎంపిటీసిలు బత్తుల మానస, పెద్దమల్ల శోభారాణి, మూడు గణేష్, కో ఆప్షన్ సభ్యురాలు మీరాభి, సర్పంచులు రవి, కృష్ణ చైతన్య, హిరానీ, హథిరాం, గంగ, సుజాత, లలిత, సీత, రాందాస్, సాంబయ్య, చంద్రకళ, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పెద్ద మల్ల నరేంద్ర ప్రసాద్, శివాలయం కమిటీ చైర్మన్ శ్యామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ (సంపు), బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంఘటిత పోరాటాల ఫలితమే పేదలకు పోడు పట్టాలు

- పదవులను త్యాగంచేసి అటవీ హక్కుల చట్టాన్ని సాధించింది కమ్యూనిస్టులే
- ప్రతీ ఎకరాకు పట్టా మంజూరుచేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి
- పేదలకు అన్యాయం చేస్తే పోడు పోరాటాలు కొనసాగుతాయి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

క్యాబినెట్ పదవులు ఇస్తాం ప్రభుత్వంలో చేరండని అప్పటి యుపిఏ ప్రభుత్వం ఆహ్వానం పలికినా మాకు పదవులొద్దు అటవీ హక్కుల చట్టం, గ్రామీణ ఉపాది హామీ చట్టం కావాలని తమ పదవులను త్యాగం చేసి పేదల ఈ చట్టాలను సాధించిపెట్టిందని కమ్యూనిస్టులేనని, ఈ చట్టానికి లోబడే రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాల పంపిణీ ప్రక్రియ చేపట్టిందనే విషయాన్ని గొప్పలు చెప్పుకునే నాయకులు తెలుసుకోవాలని సిపిఐ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో బుధవారం జరిగిన పోడుసాగుదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టులు పోడు భూములపై హక్కులకోసం పోరాడుతోందని, కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే పేదోడి చేతిలో భూమే ఉండేదికాదన్నారు. గడిచిన పదేళ్ళలో ఎన్నో నిర్భందాలు ఎదుర్కొని, ప్రతిఘటన ఉద్యమాలు కొనసాగిస్తూ భూమిని కాపాడుకుంటూ వస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేస్తున్న 1.60ఎకరాలకు హక్కు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేన్నారు. శిఖం భూములు, కోర్టు కేసులు సాకుగా చూపుతూ రెండు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాల జారీని నిరాకరిస్తున్నారని, గిరిజన, గిరిజనేత పేదలను భూముల నుంచి దూరం చేసే చర్యలు మానుకొని దరఖాస్తుదారులందరికి పట్టాలు జారీ చేయాలని కోరారు. పలు కారణాలతో నిలిచిపోయిన దరఖాస్తులతోపాటు ఎజెన్సీలో స్థిరపడి అనాదిగా పోడు సాగుచేసుకుంటున్న గిరిజనేతర పేదలు, గ్రామీణ వృత్తిదారులకు పట్టాలు మంజూరు చేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తిశుద్దిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పోడు సమస్యను జిల్లా అటవీ, రెవిన్యూ, ఐటిడిఏ అధికారుల దృష్టికి తీసుకెళతామని సానుకూలంగా స్పందించని పక్షంలో పోడు పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటూరి రాము, పోడు సాగుదారులు ఈసం కన్నయ్య, కుంజా రాందాస్, పెద్దనారాయణ, పర్సా పట్టాభి, బొమ్మల సురేష్, గొగ్గెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యక్ష,పరోక్ష పోరాటాలకు మా మద్దతు

- కాంట్రాక్టు కార్మికుల పోరాటంలో బీఎస్పీ భాగమవుతుంది
- అందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి నేడు ఆ ఊసే ఎత్తడం లేదు..
- న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలి
- లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సైతం శ్రీకారం చుడతాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలకు సంఘీభావం



**శామ్, జూలై 05(కెరటం ప్రతినిధి)**

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తూ తమ న్యాయమైన హక్కుల కోసం నిరసన చేపట్టిన కాంట్రాక్టు కార్మికుల హక్కుల న్యాయమైన పోరాటానికి బీఎస్పీ పూర్తిస్థాయి మద్దతుని ఇస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం కాంట్రాక్టు కార్మికులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలకు మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో వాళ్ళు చేసే ప్రతి పోరాటంలో భాగమవుతుందని స్పష్టం చేశారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2018వ సంవత్సరంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగి ఉండడని అందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. మరి కొద్ది నెలల్లో ఎన్నికలు జరగబోతున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికుల గురించి ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు.సింగరేణిలో విధులు నిర్వహించే కాంట్రాక్టు కార్మికులకు నెలలో 20 రోజుల పని దినాలు కూడా దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ద్వారా కార్మికులకు పని కల్పిస్తూ జీతాలు చెల్లిస్తున్నారో అదే విధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సైతం పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.సింగరేణికి వచ్చిన రూ.2184 కోట్ల లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల కష్టం 60 శాతం ఉందని అయినా వారికి లాభాల్లో చిల్లిగవ్వ కూడా చెల్లించలేదన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సూచించారు. ఈ విషయాన్ని బీఎస్పీ రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సైతం శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జర్పుల కళ్యాణ్, గూగులోత్ రాహుల్, తుమ్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.



